# గోల్కొండ టైమ్స్

GOLCONDA TIMES NEWS

Regd. by Govt of India
No.UDYAM-TS-20-0003208

www.golcondatimes.com | ఆదివారం 15, మార్చి 2026 | పేజీలు : 04




## టాంజానియాకు
# సాంకేతిక సహకారం

### కీలక రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామిగా 'తెలంగాణ'

- ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ఏర్పాటు సాధ్యసాధ్యాలపై అధ్యయనం
- రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- టాంజానియా ఉన్నత స్థాయి బృందం భేటీ
- త్వరలోనే ఎంవోయూ కుదుర్చుకుంటాం'
- టాంజానియా మంత్రి ముద్రిక్ రమదాని సోరాగా

02

## నా జీవిత ప్రయాణం
# ప్రజాస్వామ్యానికి ప్రతిరూపం

- బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం రాజ్యాంగం కల్పించిన అవకాశాల ఫలితం
- గ్రామీణ మహిళలు ఉద్యోగ సృష్టికర్తలు కావాలి
- ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసి ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో జనప్రవాహంలోకి వచ్చాను
- షీ స్పార్క్స్ 2026 సదస్సులో మంత్రి సీతక్క

02



## మా నల్లగొండ
# గోస చూడండి

- మూసీ విషజలాలతో 40లక్షల మంది బాధపడుతున్నారు
- మూసీ పునరుజ్జీవనం చేయాలనే సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం భవిష్యత్ తరాలకు మేలు చేస్తుంది
- ప్రజల ఆరోగ్యం కోసం చేసే పనిని ప్రతిపక్షాలు రాజకీయం చేయొద్దు
- అభివృద్ధి, ప్రజా సంక్షేమమే మా ప్రధాన ఎజెండా
- రానున్న రోజుల్లో ఎల్బీనగర్,హయత్ నగర్ ప్రాంతాలు కోకాపేటాలా అవుతాయి
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

02



## తెలంగాణను ఆయిల్ పామ్
# హబ్‌గా తీర్చిదిద్దుతాం

- నర్మేట్టలో రూ.300 కోట్లతో అత్యాధునిక ఫ్యాక్టరీ నిర్మాణం
- కేవలం 18 నెలలలోనే పనులు పూర్తి చేశాం
- త్వరలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు
- పామాయిల్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక ఆదాయం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

02



## విద్యుత్ వినియోగంలో
# ఆల్ టైమ్ రికార్డ్

ఈ నెల 13న ఒక్క రోజే 341 మిలియన్ యూనిట్ల సరఫరా

విద్యుత్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

02




# టాంజానియాకు సాంకేతిక సహకారం

- కీలక రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామిగా 'తెలంగాణ'
- ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ఏర్పాటు సాధ్యసాధ్యాలపై అధ్యయనం
- రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- టాంజానియా ఉన్నత స్థాయి బృందంతో భేటీ
- త్వరలోనే ఎంవోయూ కుదుర్చుకుంటాం'
- టాంజానియా మంత్రి ముద్రిక్ రమదాని సోరాగా



**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**

డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందేందు కు టాంజానియాకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఐటీ, టూరి జం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, మహిళా సాధికారత, ఎమర్జింట్ టెక్నాలజీస్, డిజిటల్ గవర్నెన్స్, డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, కెపాసిటీ బిల్డింగ్, స్కిల్ డెవలెప్ మెంట్ తది తర కీలక రంగాల్లో టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్ ను సిద్ధం చేస్తామన్నారు. శనివారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టాంజానియా మినిస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ ముద్రిక్ రమదాని సోరాగా నేతృత్వంలోని అత్యున్న త స్థాయి బృందం మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేకం గా సమావేశమయ్యింది. 'తెలంగాణ – టాంజాని యా' మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవకాశాలపై చ ర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ సామాజిక, ఆర్థిక సమ్మిళిత వృద్ధికి బలమైన పునాదిగా మారిందన్నారు. ఆ దిశగా తెలంగాణ వేసిన అడుగులు ప్రపంచ పటంలో మన రాష్ట్రానికి ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ ను క్రియేట్ చేశాయన్నారు. ఇదే స్ఫూర్తితో డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మారేందుకు టాంజానియాకు అవసరమైన సాంకే తిక సహకారం, మెంటార్ షిప్, నైపుణ్య మార్పిడి అందిస్తామన్నారు. అక్కడ ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామ ని, అందుకు గల సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేసి తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు.

'మీ సేవ' ద్వారా డోర్ స్టెప్ సిటిజన్ సర్వీసెస్ డెలివరీ, 'వీ హబ్' మార్గ నిర్దేశంలో మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సహం, స్టార్టప్ ఎకో సిస్టం బలోపేతం తదితర అంశాల్లో ఒక 'నాలె డ్జ్ పార్ట్నర్'గా వ్యవహరిస్తామన్నారు. యంగ్ ఇండి యా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ పై మార్గనిర్దేశం చేస్తామన్నా రు. బ్లూ ఎకానమీ, టూరిజంలో టాంజానియా అవలంభిస్తోన్న బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం చేసి తె లంగాణ లోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 'డిజిటల్ ఎకానమీగా మారాలన్న మా లక్ష్య సాధనలో తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాల వ్యూహాత్మక భాగస్వామ్యం ఆవశ్యకం. ఐటీ, హెల్త్ కేర్, మెడికల్ టూరిజం, డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్, ఇన్నోవేషన్ ఎకో సిస్టం, లైఫ్ సైన్సెస్ తదితర రంగాల్లో సాధించిన ప్రగతి, చేపట్టిన సంస్కరణలు మాకు స్ఫూర్తిదాయకం. అందుకే... తెలంగాణతో కలిసి పని చేసేందుకు త్వరలోనే ఎంవోయూ కుదుర్చుకుంటాం' అని టాంజానియా మంత్రి ముద్రిక్ రమదాని సోరాగా పేర్కొన్నారు.

సమావేశంలో టాంజానియా కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ మంత్రిత్వ శాఖ ముఖ్య కార్య దర్శి ఫాత్మా మబ్రూక్ ఖమిస్, జాంజిబార్ ఐసీటీ అథారిటీ సీఈవో శుకూరు అవాద్ సులేమాన్, ప్రెసిడెంట్స్ డెలివరీ బ్యూరో – హెడ్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్ మెంట్స్ జాన్ మహుండి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం

**గోల్కొండ టైమ్స్, భద్రాచలం**

మార్చి 27న భద్రాచలంలో నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో,ఆలయ అర్చకుల బృందం ఆహ్వానించింది. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రోచ్ఛారణలతో మంత్రి వాకిటి శ్రీహరి దంపతులను ఆశీర్వదించారు.భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరిగే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం దేశవ్యాప్తంగా ఉన్న భక్తులకు అత్యంత ప్రాధాన్యత కలిగిన ఆధ్యాత్మిక వేడుక అని ఆలయ అధికారులు తెలిపారు.ఆహ్వానాన్ని స్వీకరించిన మంత్రి వాకిటి భద్రాచలం శ్రీరాముని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు.మంత్రిని ఆహ్వానించిన వారిలో భద్రాచలం ఆలయం ఈవో దామోదర్, ఆలయ ఉప ప్రధానార్చకులు శ్రీనివాస రామానుజం, రామాయణంపారాయణుడు అంతర్వేదికృష్ణమాచార్య, ఏఈవో భవానీ రామకృష్ణలు ఉన్నారు.

# మా నల్లగొండ గోస చూడండి

- మూసీ విషజలాలతో 40లక్షల మంది బాధపడుతున్నారు
- మూసీ పునరుజ్జీవనం చేయాలనే సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం భవిష్యత్ తరాలకు మేలు చేస్తుంది
- ప్రజల ఆరోగ్యం కోసం చేసే పనిని ప్రతిపక్షాలు రాజకీయం చేయొద్దు
- అభివృద్ధి, ప్రజా సంక్షేమమే మా ప్రధాన ఎజెండా
- రానున్న రోజుల్లో ఎల్బీనగర్, హయత్ నగర్ ప్రాంతాలు కోకాపేటాలా అవుతాయి
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**గోల్కొండ టైమ్స్, హయత్ నగర్**

హయత్ నగర్ సాయిబాబా టెంపుల్ నుంచి జీ స్కూల్ వరకు సుమారు రూ. 10కోట్ల అంచనా వ్యయంతో రెండు లేన్ల నుంచి నాలుగు లేన్ల రహదారిగా అభివృద్ధి చేస్తున్న పనులకు శనివారం రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా,ప్రజా అవసరాల మేరకు పలు రోడ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టాం..ఇవాళ హయత్ నగర్ సాయిబాబా ఆలయం నుంచి జీ స్కూల్ వరకు నాలుగు లేన్ల రోడ్ అభివృద్ధి పనులకు 10కోట్లతో శంకుస్థాపన చేసుకున్నామన్నారు. సోమవా రం నుంచి పనులు మొదలవుతాయని, ఈ ప్రాంతంలో విద్యా, ఇతర పనుల నిమిత్తం ఎక్కువ గ్రామీణ ప్రాం తం నుంచి వచ్చి స్థిరపడ్డ వారు ఎక్కువ ఉంటారనని, గతంలో హైదరాబాద్ ఎల్బీనగర్ నుంచి మల్కాపూర్ రోడ్డు కోసం కృషి చేశానని గుర్తు చేశారు. ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ రేడియో స్టేషన్ వరకు డబుల్ డెక్కర్ నిర్మాణం రాబోతుందని, నాగపూర్ ఎనిమిది కిలోమీటర్లు తర్వాత అతి పెద్దది మన ప్రాంతంలో ఆరు కి.మీ నిర్మిస్తున్నామని తెలిపారు. సుమారు రూ. 940 కోట్లతో నిర్మిస్తున్న ఈ డబుల్ డెక్కర్ కారిడార్ లో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 200కోట్లు చెల్లించేందుకు ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయని, త్వరలో దీనికి సంబంధించిన మీటింగ్స్ జరుగుతాయని వివరించారు. ఈ డబుల్ డెక్కర్ కారిడార్ లో పైన మెట్రో రైలు, నేషనల్ హైవే, కింద స్థానికులు వాహనాలు క్రాస్ చేసేందుకు వెహికిల్ అండర్ పాస్ లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

**ఈ ప్రాంత ప్రజలకు మరో శుభవార్త..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంతం నుంచే మూడు హై స్పీడ్ బుల్లెట్ ట్రైన్ కారిడార్లు రాబోతున్నాయని, ప్రత్యామ్నాయ సిటీగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామన్నారు. ఇక్కడ నుంచే చెన్నై, బెంగళూరు, ముంబై పూణెను కలుపుతూ.. హై స్పీడ్ బుల్లెట్ ట్రైన్,హైవే కారిడార్లు రాబోతున్నాయని తెలిపారు. హయత్ నగర్, ఇబ్రహీం పట్నం,ఎల్బీనగర్.. హైదరాబాద్ –విజయవాడ రహదారి ప్రాంత వాసులకు వారికి కోకాపేట లాంటి డిమాండ్ రాబోతుందని, తాను ప్రతి రోజు హైదరాబాద్ – విజయవాడ 10లేన్ల జాతీయ రహదారి విస్తరణపై సంప్రదింపులు, సమీక్షలు జరుపుతున్నట్లు వివరించారు. కేంద్రం నుంచి అన్ని రకాల అనుమతులు రావడం కోసం కాస్త ఆలస్యం అయిందని, వచ్చే నెలలో టెండర్లు పూర్తి చేసి రహదారి విస్తరణ పనులు చేపట్టేలా ప్రణాళిక రూపొందించామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అనుమతి తీసుకొని అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో కూడా తాను స్వయంగా ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి రహదారి పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తానన్నారు. రైల్వే స్టేషన్ కలుపుతూ వేసే మరో రోడ్డు రూ. 8కోట్ల పనులకు త్వరలో శంకుస్థాపన చేస్తామని తెలిపారు.

**మూసీ నది ప్రజెంటేషన్ పై ..**

మూసీ విషజలాలతో బాధపడుతున్న 40లక్షల మంది బాధితుల గోస చూడాలని, మా నల్లగొండ ప్రజల ఆరోగ్యం గురించి మానవత్వంతో ఆలోచించాలని మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 30ఏళ్లకే 60 ఏళ్ల మనుషుల్లాగా మారిపోతున్నారని, కిడ్నీ, క్యాన్సర్ లాంటి భయంకర వ్యాధులతో సతమతం అవుతున్నారన్నారు. నల్లగొండ అంటేనే ఫ్లోరైడ్ జిల్లా, విషపు జలాల జిల్లా అని పేరుందని, ఇక్కడి ప్రజల గోసను మానవత్వంతో అర్థం చేసుకోవాలని కోరుతునన్నారు. మూసి పునరుజ్జీవనం చేయాలని ఆలోచించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం భవిష్యత్ తరాలకు మేలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం సీఎం ఇచ్చిన మూడు గంటల ప్రజెంటేషన్ చూశామని, నల్లగొండ ప్రజల కష్టాలు ఎలా తొలగుతాయనేది కళ్లకు కట్టినట్లు చూపించారన్నారు. మురికి కూపంలా ఉన్న మూసిలో మంచి నీటిని పారేలా చేస్తామంటే అడ్డు కోవడం దేనికని ప్రతిపక్షాలపై మండి పడ్డారు. 10 వేల మంది ఇళ్లు కోల్పోతున్నారని, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తప్పకుండా చూపిస్తామన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ప్రధాన ఎజెండా అన్నారు. మళ్ళీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఎవరెన్ని రాజకీయ విమర్శలు చేసినా ప్రజల ఆరోగ్యం కోసం ఆలోచిస్తున్న ప్రభుత్వమే కావాలని కోరుకుంటారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్,గడ్డిఅన్నారం మార్కెట్ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి,ఆర్ అండ్ బి ఈఎన్సి మోహన్ నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి, నేలపాటి రామారావు, మెగావత్ గణేష్ నాయక్, నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, గజ్జి భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు,పలువురు నాయకులు,ప్రజా ప్రతినిధులు,ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణను ఆయిల్ పామ్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

- నర్మేట్టలో రూ.300 కోట్లతో అత్యాధునిక ఫ్యాక్టరీ నిర్మాణం
- కేవలం 18 నెలలలోనే పనులు పూర్తి చేశాం
- త్వరలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు
- పామాయిల్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక ఆదాయం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**గోల్కొండ టైమ్స్, సిద్దిపేట**

తెలంగాణను దేశంలోనే ఆయిల్ పామ్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుచూపు, ప్రోత్సాహంతో రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగును విస్తరించి రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రైతుల ఆర్థికాభివృద్ధికి దీర్ఘకాలిక భరోసా ఇచ్చే పంటగా ఆయిల్ పామ్ నిలుస్తోందని, ఒకసారి నాటితే 25 నుండి 30 సంవత్సరాలపాటు నిరంతర ఆదాయం అందించే ఈ పంట తెలంగాణ రైతులకు బంగారు భవిష్యత్తును అందించగలదని మంత్రి పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట్టలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని మంత్రి పొన్నం ప్రభాకర్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మరియు అధికారులతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. ఫ్యాక్టరీ ట్రయల్ రన్ విజయవంతం కావడంతో అధికారులను, సిబ్బందిని అభినందించిన మంత్రి, ఈ ఫ్యాక్టరీ తెలంగాణలో ఆయిల్ పామ్ సాగుకు కొత్త దశ ను తీసుకువస్తుందని పేర్కొన్నారు. అత్యాధునిక మలేషియా సాంకేతి క పరిజ్ఞానంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ దేశంలోనే అత్యాధునికమైన వాటిలో ఒకటిగా నిలుస్తుందని తెలిపారు. గంటకు 30 నుండి 120 టన్నుల వరకు ఆయిల్ పామ్ గెలలను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని అన్నారు.

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఆయిల్ పామ్ పనులు ప్రారంభించి, కేవలం 18 నెలల రికార్డు సమయంలోనే పనులు పూర్తి చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీలో క్రూడ్ పామ్ ఆయిల్, పామ్ కర్నల్ ఆయిల్ తయారీతో పాటు 4 మెగావాట్ల సామర్థ్యంతో బయో పవర్ ప్లాంట్, జీరో లిక్విడ్ డిశ్చార్జ్ విధానంలో పనిచేసే నీటి శుద్ధి కేంద్రం వంటి అత్యాధునిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ గెలల నుంచి నూనె ఉత్పత్తి ప్రక్రియలో మిగిలే వ్యర్థాలను వినియోగించి విద్యుత్ ఉత్పత్తి చేసే విధానాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ ఫ్యాక్టరీ ద్వారా ఆయిల్ పామ్ రైతుల ఆదాయం పెరగడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని చెప్పారు.మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రస్తుతం పంట మార్పిడి అవసరం ఏర్పడిందన్నారు. రైతులు వరి పంటపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారని, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు మరియు సన్నాలకు ఇచ్చే బోనస్ కారణంగా దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు పరిమితులు విధిస్తున్న నేపథ్యంలో రైతులు వరి మాత్రమే కాకుండా ఉద్యానపంటలు, కూరగాయలు, పామాయిల్ వంటి వాణిజ్య పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులకు అధిక ఆదాయం పొందే ప్రత్యామ్నాయ పంటగా పామాయిల్ పంట ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు.

ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలుగా కోకో, జాజికాయ, మెకడామియా వంటి పంటలను కూడా సాగు చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. దీంతో రైతులకు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. మార్కెట్ పరంగా కూడా ఈ పంట రైతులకు సులభంగా ఉండే పంటగా నిలుస్తుందని, పండిన గెలలను ఫ్యాక్టరీకి విక్రయించిన తరువాత మూడో రోజుకే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ధాన్యం అమ్మకాలలో కొన్ని సందర్భాల్లో చెల్లింపులు ఆలస్యం అయ్యే పరిస్థితులు ఉండొచ్చని, అయితే పామాయిల్ రైతులకు వేగంగా చెల్లింపులు జరుగుతాయని చెప్పారు.అదేవిధంగా ఆయిల్ పామ్ పంటకు కోతుల బెడద, అడవి పందుల బెడద, అలాగే వాతావరణ పరిస్థితుల వల్ల పంట నష్టపోయే సమస్యలు తక్కువగా ఉంటాయని మంత్రి పేర్కొన్నారు.పామాయిల్ సాగు చేయాలనుకునే రైతులకు రూ.50,921 వరకు సబ్సిడీ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. మొక్కలను ఉచితంగా అందజేస్తున్నామని, డ్రిప్ పరికరాలను కూడా ప్రభుత్వం అందిస్తున్నట్లు చెప్పారు. తాను మంత్రి బాధ్యతలు చేపట్టిన సమయంలో పామాయిల్ ధర టన్నుకు రూ.12,000 మాత్రమే ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి దిగుమతి సుంకాన్ని పెంచేలా చేయడంతో ప్రస్తుతం టన్నుకు రూ.21,546 కు చేరిందన్నారు. దీనిని రూ.25,000కు పెంచాలని ప్రధానమంత్రిని కోరుతున్నామని తెలిపారు.నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణంతో ఆయిల్ పామ్ సాగుపై రైతుల్లో మరింత నమ్మకం పెరుగుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో పామాయిల్ సాగు విస్తరణకు ఈ ఫ్యాక్టరీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అదేవిధంగా ఇక్కడ ఏర్పాటు చేయనున్న ఆయిల్ రిఫైనరీ యూనిట్‌కు గౌరవ ముఖ్యమంత్రిగారు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2.91 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు కొనసాగుతుండగా రాష్ట్రవ్యాప్తంగా 14 కంపెనీలు ఆయిల్ పామ్ సాగు అభివృద్ధికి పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు.

తెలంగాణ ఆయిల్ ఫెడ్ పరిధిలోనే దాదాపు 42758 మంది రైతులు 1.8 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలోనే 14361 ఎకరాల్లో 4,469 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టగా, జనగామ, యాదాద్రి భువనగిరి, గద్వాల్, నారాయణపేట, మహబూబాబాద్ జిల్లాల్లో కలిపి 49376 ఎకరాల్లో 13479 మంది రైతులు సాగు చేస్తున్నారని వివరించారు.భారతదేశంలో వంట నూనెలకు భారీ డిమాండ్ ఉన్న నేపథ్యంలో ప్రతి సంవత్సరం సుమారు 164 లక్షల టన్నుల వంట నూనెలు దిగుమతి అవుతున్నాయని మంత్రి తెలిపారు. అందులో దాదాపు 59 శాతం పామాయిల్ వాటానే అని పేర్కొన్నారు. గత ఏడాది మాత్రమే దేశం లక్షా 38 వేల కోట్ల రూపాయల విలువైన వంట నూనెలను దిగుమతి చేసుకోవాల్సి వచ్చిందని, ఇందులో పెద్ద భాగం పామాయిల్‌దేనని చెప్పారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని దేశం స్వయం సమృద్ధి సాధించాలంటే ఆయిల్ పామ్ సాగును విస్తరించడం అత్యవసరమని మంత్రి పేర్కొన్నారు.నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి ముందు రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో మూడు రోజుల పాటు ప్రత్యేకంగా రైతుల సందర్శన కార్యక్రమం ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ వద్ద వివిధ స్టాల్స్ ఏర్పాటు చేసి ఆయిల్ పామ్ సాగు, ప్రాసెసింగ్ విధానాలపై రైతులకు వివరాలు అందించాలన్నారు. అలాగే ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా చర్చించేలా డైరెక్ట్ ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలిక ఆదాయం అందించే పంటగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఎకరానికి సుమారు 57 మొక్కలు నాటాల్సి ఉంటుందని, నాలుగో ఏడాది నుంచి దిగుబడి ప్రారంభమవుతుందని చెప్పారు. ఒకసారి సాగు ప్రారంభమైతే 25 నుండి 40 సంవత్సరాల పాటు దిగుబడి ఇస్తుందని వివరించారు.

అంతర పంటలుగా కోకో, జాజికాయ, మెకడామియా వంటి పంటలను సాగు చేసి రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు.పామాయిల్ సాగు ద్వారా రైతుల జీవితాల్లో పెద్ద మార్పు తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతో రానున్న రోజుల్లో తెలంగాణలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ లక్ష్యం సాధ్యమైతే తెలంగాణ దేశంలోనే ఆయిల్ పామ్ సాగులో ముందంజలో నిలవడమే కాకుండా దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రైతాంగం అభివృద్ధి చెందడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆయిల్ పామ్ సాగు విస్తరణతో రైతుల ఆదాయం పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# నా జీవిత ప్రయాణం ప్రజాస్వామ్యానికి ప్రతిరూపం

- బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం రాజ్యాంగం కల్పించిన అవకాశాల ఫలితం
- గ్రామీణ మహిళలు ఉద్యోగ సృష్టికర్తలు కావాలి
- ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసి ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో జనప్రవాహంలోకి వచ్చాను
- షీ స్పార్క్స్ 2026 సదస్సులో మంత్రి సీతక్క

**న్యూఢిల్లీ,** "బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు" సాగిన తన జీవిత ప్రయాణం ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబిస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సాధించే మార్పే శాశ్వతమని ఆమె అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, కాలక్రమంలో అదే కోర్టులో న్యాయవాదిగా వాదనలు వినిపించిన సందర్భం తన జీవితంలో కీలక మలుపుగా నిలిచిందని గుర్తుచేశారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన "షీ స్పార్క్స్ 2026 (SheSparks 2026)" కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క శనివారం నాడు పాల్గొని ప్రసంగించారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపారవేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని ఆమె తెలిపారు.తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని మంత్రి గుర్తుచేశారు.

ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని తెలిపారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు.తన జీవిత ప్రయాణాన్ని "బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు" అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని మంత్రి సీతక్క అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్ని మలుపు తిప్పిందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు.ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (SERP) ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా (SHGs) ఏర్పడి సామాజిక–ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు.

స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొను గోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫా ర్మ్‌లు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన "ఇందిరా మహిళా శక్తి బజార్" ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్‌కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు.మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ... గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు అవకాశాలు కల్పించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన ఆదివాసీ అమ్మాయి మంత్రి కాగలిగిందని... సంకల్పం, విద్య, ప్రజాస్వామ్యం ఏ జీవితాన్నైనా మార్చగలదనిపేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహించిన YourStory సంస్థ స్థాపకురాలు శ్రద్ధా శర్మ, నిర్వాహకులను మంత్రి సీతక్క అభినందించారు. మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకులుగా నిలిచే భవిష్యత్తును కలిసి నిర్మిద్దామని ఆమె పిలుపునిచ్చారు.

# విద్యుత్ వినియోగంలో ఆల్ టైమ్ రికార్డ్

- ఈ నెల 13న ఒక్క రోజే 341 మిలియన్ యూనిట్ల సరఫరా
- సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**

తెలంగాణ విద్యుత్ సంస్థలు చరిత్రలో ఒకే రోజున అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు (MU) విద్యుత్ సరఫరా చేసి రికార్డు సృష్టించింది. మార్చి 13, 2026 న ఉదయం 11:17 గంటలకు 18,228 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ను తట్టుకుని విజయవంతంగా సరఫరా చేసింది. మార్చి 13, 2026న తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. ఆ రోజున రాష్ట్రం 341.08 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేసి, గత రికార్డు అయిన 335.19 మిలియన్ యూనిట్లు (18.03.2025) ను అధిగమించింది. అదే విధంగా, 18,228 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ ను కూడా విజయవంతంగా తీర్చింది. ఇది గతంలో నమోదైన 17,162 మెగావాట్ల గరిష్ట డిమాండ్ (20.03.2025) కంటే ఎక్కువ.ఉష్ణోగ్రతలు పెరగడం మరియు వ్యవసాయ అవసరాలు అధికమవడం వల్ల విద్యుత్ అవసరం మరియు గరిష్ట లోడ్ రెండూ పెరిగాయి.

**భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ**

రాబోయే రోజుల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా తీర్చేందుకు రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తూ కొనసాగుతాయి. రోజుకు 350కు పైగా మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం మరియు సుమారు 19,000 మెగావాట్ల గరిష్ట లోడ్ ను నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది. బలమైన విద్యుత్ గ్రిడ్ మరియు సమన్వయంతో కూడిన కార్యాచరణ ప్రణాళికతో ఈ అవసరాలను ఎదుర్కొనే సామర్థ్యం రాష్ట్రానికి ఉంది.ఈ అధిక డిమాండ్ సమయంలో నిరంతర విద్యుత్ సరఫరాను కొనసాగించినందుకు రాష్ట్రంలోని అన్ని విద్యుత్ సంస్థల సిబ్బందిని గౌరవనీయ ఉప ముఖ్యమంత్రి అభినందించారు.



### నేడు ఇందిరా పార్క్ వద్ద

# ఫీజు పోరు దీక్ష



- హాజరుకానున్న అఖిలపక్ష నేతలు
- ఫీజులు విడుదల చేసే వరకు పోరాటం ఆగదు
- జాజుల శ్రీనివాస్ గౌడ్

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**

గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, ఈ బడ్జెట్ లో ఫీజుల రియంబర్స్మెంట్ నిధులకు రూ.10000 కోట్లు కేటాయించాలని ప్రధాన డిమాండ్ చేస్తూ ఆదివారం (నేడు) హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద ఫీజు పోరు దీక్షను చేపడుతున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నేడు హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద నేడు జరిగే ఫీజు పోరు దీక్ష ఏర్పాట్లను బీసీ విద్యార్థి నేతలతో కలిసి ఆయన పర్యవేక్షించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫీజు పోరు దీక్షకు అఖిలపక్ష పార్టీల నేతలు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల నాయకులు, మేధావులు ఉద్యమకారులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఫీజుల రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయకుండా ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నిస్తుందని, ప్రభుత్వ కుట్రలను ఎండగడతూ ఫీజు పోరు దీక్షను చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, నేటి ఫీజు పోరు దీక్షలో భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు ఉదయం 10 గంటలనుంచి ప్రారంభమయ్యే ఫీజు పోరు దీక్షకు రాష్ట్ర నలుమూలల నుంచి బీసీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ జేఏసి వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్, బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బోల్లపల్లి స్వామి, గూడూరు భాస్కర్ మీరు, బి వేనయ, బండి గారి రాజు, గిరి, తదితరులు పాల్గొన్నారు.

### పెళ్లికి నిరాకరించిందని యువతికి

# హెచ్ఐవీ రక్తంతో ఇంజెక్షన్

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**

హైదరాబాద్లోని పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలన ఘటన చోటుచేసుకుంది. పెళ్లికి నిరాకరించిందన్న కోపంతో ఓ యువకుడు యువతికి హెచ్ఐవీ రక్తాన్ని ఇంజెక్షన్ ద్వారా ఎక్కించిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పోచారానికి చెందిన మనోహర్ అనే యువకుడితో బాధిత యువతికి ఇటీవల వివాహం నిశ్చయమైంది. అయితే నిశ్చితార్థం తర్వాత మనోహర్కు హెచ్ఐవీ ఉన్నట్టు తెలిసింది. దీంతో యువతి, ఆమె కుటుంబ సభ్యులు పెళ్లికి నిరాకరించారు. ఈ విషయం మనసులో పెట్టుకున్న మనోహర్ యువతిపై కక్ష పెంచుకున్నాడు. ఈ నెల 11న యువతి ఇంటికి వెళ్లిన మనోహర్ మరోసారి పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేశాడు. అయితే యువతి తన నిర్ణయాన్ని మార్చుకోకపోవడంతో ముందే సిద్ధం చేసుకున్న సిరంజితో హెచ్ఐవీ పాజిటివ్ రక్తాన్ని బలవంతంగా ఇంజెక్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఘటన తర్వాత యువతికి అస్వస్థతగా ఉండటంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత అసలు విషయం బయటపడింది. దీంతో యువతి తండ్రి పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు మనోహర్ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. యువతి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు పర్యవేక్షిస్తున్నారు

# నగరంలో ఫైర్ సేఫ్టీ తనిఖీలు

- 252 వాణిజ్య భవనాల పరిశీలన • పలువురు యజమానులకు సూచనలు

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**




గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఫైర్ సేఫ్టీ చర్యలను సమీక్షిస్తూ జీహెచ్ఎంసీప్రత్యేక తనిఖీలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా ఈ తనిఖీలను టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు నగరంలోని ఆరు జోన్లలో నిర్వహించారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మొత్తం 252 భవనాలను టౌన్ ప్లానింగ్ సిబ్బంది పరిశీలించారు. ప్రధాన రహదారుల వెంట ఉన్న వాణిజ్య సముదాయాల్లో ఫైర్ సేఫ్టీ రూల్స్ పాటిస్తున్నారా అనే విషయాన్ని అధికారులు సమీక్షించారు.తనిఖీల సందర్భంగా భవనాల్లో అమలులో ఉన్న ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు, భవన యజమానులు, నిర్వాహకులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సెల్లార్లలో ప్రమాదకర పదార్థాలు నిల్వ ఉంచుతున్నారా లేదా అనే అంశాన్ని కూడా పరిశీలించారు.ఎక్కడైనా ప్రమాదకర పదార్థాలు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే వాటిని తొలగించాలని యజమానులు, నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు. అలాగే ఫైర్ సేఫ్టీ పరికరాలు లేకపోవడం లేదా పనిచేయని పరిస్థితుల్లో ఉన్న చోట్ల వాటిని వెంటనే ఏర్పాటు చేయాలని లేదా మరమ్మతులు చేయాలని లేఖలు జారీ చేశారు.తనిఖీలలో చాలా వాణిజ్య భవనాల్లో ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు ఉన్నట్లు గుర్తించగా, కొన్నిచోట్ల లోపాలు కనిపించాయి. అలాంటి భవనాలను ఫాలోఅప్ చేస్తూ నిబంధనలకు అనుగుణంగా అగ్ని భద్రత చర్యలు అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.నగరంలో అగ్నిప్రమాదాలను నివారించేందుకు ఫైర్ సేఫ్టీ కోసం ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ పేర్కొన్నారు.

# ఉద్యమకారులకిచ్చిన హామీలు నెరవేర్చాలి

### మాజీ చైర్మన్ డాక్టర్ రామ్ నర్సింహా గౌడ్ డిమాండ్



**గోల్కొండ టైమ్స్, ఎల్ బీనగర్**

తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు "కాచం సత్య నారాయణ గుప్తా"... ఆధ్వర్యంలో ఎల్ బి నగర్ లోని జయశ్రీ ఫంక్షన్ హల్ లో " తెలంగాణ మలిదాశ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మెళ్లనము" కార్యక్రమంనికి విశిష్ట అతిధిగా హాజరైనా "బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ రామ్ నరసింహ గౌడ్..ఈ సందర్భంగా గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ రామ్ నరసింహ గౌడ్ మాట్లాడుతూ "తెలంగాణ ఉద్యమకారులకు సమూచితంమైన అవకాశంలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల సమయంలో మేనిఫెస్టో లో పెట్టిన హామీలను వెంటనే నెరవేర్చలని " మలిదాశ తెలంగాణ ఉద్యమ నాయకుడు డాక్టర్ రామ్ నరసింహ గౌడ్ డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఓరుగంటి ఆనంద్,వేదిరే యోగేశ్వర్ రెడ్డి,పల్లె వినయ్,కోతి నర్సిరెడ్డి,చామకుర రాజు(పిడికిలి),బిరెల్లి వెంకట్ రెడ్డి, ఉపేంద్ర యాదవ్, ఏలే పురేందర్ నేత,బీరకాయల మధుసూదన్ మరియు వందలది ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

### జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్

**గోల్కొండ టైమ్స్, నర్సాపూర్**

మెదక్ జిల్లా నర్సాపూర్ లో నిర్వహిస్తున్న పదవ తరగతి వార్షిక పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ శనివారంసందర్శించారు.పరీక్షల నిర్వహణ సక్రమంగా జరుగుతున్న తీరు , పరీక్షా కేంద్రాలలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షా హాళ్లను సందర్శించి,విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు.త్రాగు నీరు,విద్యుత్,పరిశుభ్రత,,భద్రత వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు.జిల్లాలో ప్రశాంతంగా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పదవ తరగతి పరీక్షలునిర్వహించడం జరిగిందన్నారు.పరీక్షలు పారదర్శకంగా ,ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు.ఆయన వెంట తహసిల్దార్ శ్రీనివాస్,పరీక్షా కేంద్రాల నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు ఆటో సౌకర్యం

**గోల్కొండ టైమ్స్, హత్నూర**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల,రెడ్డి ఖానాపూర్,పదవతరగతి విద్యార్థిని విద్యార్థులకు ఆటో సౌకర్యం ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచి కోటంల వెంకటేష్,యువనాయకుడు ఆందోలు కళ్యాణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి పరీక్షా కేంద్రాలకు విద్యార్థిని విద్యార్థులు సమయానికి చేరుకొని పరీక్షలు రాయాలనే ఉద్దేశంతోనే 5 ఆటోలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా విద్యార్థులు చక్కగా చదువుకొని పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి అటు ఉపాధ్యాయులకు, ఇటు తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు గ్రామస్తులు అందొల్ కళ్యాణ్ కుమార్, ఆందోలు రామన్న,కటిక దేవేందర్, ఎండి.అజీజ్,సున్నపు బాలేష్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా నల్లపోచమ్మ బ్రహ్మోత్సవాలు

**గోల్కొండ టైమ్స్,హత్నూర**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం షేర్ఖాన్ పల్లి పలుగు మీది నల్లపోచమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు మూడవ రోజు వైభవోపేతంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎడ్లబండ్లు గుడిచుట్టు త్రిప్పుతూ పోతురాజుల విన్యాసాలు,శివ సత్తుల ఆటపాటలతో కనుల పండుగ లా నిర్వహించారు.అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి మాచర్ల దేవనాథం మాట్లాడుతూ పలుగు మీది శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి భక్తులకు కొంగు బంగారం గా ప్రసిద్ధి చెందింది.అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి తో పాటు అర్చకులు శ్రీకాంత్,గ్రామ నాయకులు,యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మునుగోడు ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

- ఉచిత కంటి వైద్య శిబిరాలతో నియోజకవర్గ ప్రజల కళ్లల్లో వెలుగులు
- ల్యాబ్ ఆన్ వీల్స్ తో వ్యాధి నిర్ధారణ పరీక్షలు
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**గోల్కొండ టైమ్స్, మునుగోడు**

నియోజకవర్గంలో నివసించే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య సేవ కార్యక్రమాలు చేపట్టారు. మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. దాంట్లో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా సొంత ఖర్చుతో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ కంటి ఆపరేషన్లు చేయిస్తున్నారు. ఇప్పటివరకు 12 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 9034 మందికి కంటి పరీక్షలు జరిపి 1970 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి పరీక్షలు చేయించారు. వీరిలో రెండు కండ్లు ఆపరేషన్ చేయించుకున్న వాళ్ళు చాలామందే ఉన్నారు. కంటిచూపు సమస్యతో తమ పనులు కూడా తాము చేసుకోలేని స్థితిలో ఉన్న వృద్ధులకు మహిళలకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు వారి కండ్లలో వెలుగులు నింపుతున్నాయి.

**ల్యాబ్ ఆన్ వీల్స్తో వ్యాధి నిర్ధారణ పరీక్షలు**

ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలలో పరీక్షలు చేయించుకోవడానికి వస్తున్న కొంతమందికి వివిధ కారణాలవల్ల కంటి ఆపరేషన్లు చేయలేకపోతున్నారు డాక్టర్లు. ఈ పరిస్థితిని అర్థం చేసుకొని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఇతర ఏ అనారోగ్య సమస్యలు ఉన్నా వాటిని ఈ ఉచిత కంటి వైద్య శిబిరాల దగ్గరే పరీక్షించే విధంగా మొబైల్ ల్యాబ్ కం ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి డాక్టర్ల సలహా మేరకు అవసరమైతే వారికి ఏఏ మందులు వాడాలనే సూచనలు కూడా ఇస్తారు.

**రేపే 13 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం**

నియోజకవర్గంలోని నాంపల్లి మండల గ్రామ ప్రజలకు ఇప్పటికే ఒకసారి నాంపల్లి మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి 1028 మందికి పరీక్షలు జరిపి వారిలో 229 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశారు. మరోసారి మునుగోడు లోని క్యాంపు కార్యాలయం ఆవరణలో రేపు నాంపల్లి మండల ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నుంచే మొబైల్ ల్యాబ్ కమ్ ఆసుపత్రి సేవలు కల్పిస్తున్నారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, ఫీనిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూన్నారు.

### బడ్జెట్లో రజక వృత్తిదారులకు

# కేటాయింపులు చేయాలి

ఈ నెల 17న ఇందిరాపార్కు ధర్నా • తెలంగాణా రజక వృత్తిదారుల సంఘం

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**

గత 2025– 26 సంవత్సరంలో రజక వృత్తిదారుల సంక్షేమానికి బడ్జెట్లో ఉచిత విద్యుత్ పథకానికి రూ.150 కోట్లు మోడ్రన్ దోబీఘట్లకు, సొసైటీ రుణాలకు మరో 33కోట్లు మెత్తగా రూ:183 కేటాయింపులు చేశారు. కానీ ఒక్క పైసా కూడా ప్రభుత్వం విడుదల చేయకుండా తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడాన్ని తెలంగాణా రజక వృత్తిదారుల సంఘం విమర్శిస్తుంది. ఉచిత విద్యుత్ పథకం 70 వేల మంది లబ్ధిదారులు జీ.రో బిల్లు రాకపోవడంతో ఒక్కొక్కరికి 60, నుంచి 70 వేలకు పైగా వస్తా ఉన్న ఆ బిల్లులు కరెంటు అధికారులు లబ్ధిదారులైన బిల్లులు చెల్లించాలని రజకుల పైన ఒత్తిడి తీస్తున్నారు. అనేక జిల్లాల్లో లాండ్రీ షాపు యజమానులు బిల్లు చెల్లించండి లేదా షాప్ కాళీ చేయండి అని బెదిరిస్తున్నారు. అదేవిధంగా మోడ్రన్ ధోబి ఘాట్ల నిర్మాణానికి ప్రతి జిల్లాకు రూ.10 కోట్లు ఇస్తామని బిసి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రుణాల అందిస్తామని దరఖాస్తులు చేసేటటువంటి వాళ్లకు ఏడాది గడిచిన నేటికీ రుణాలు రాలేదని తీవ్ర ఆవేదంలో నిరుద్యోగ, యువత ఉన్నారని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో వివిధ బిసి, ఎంబీసీ, ఫెడరేషన్ల చేతి వృత్తిదారులకు యాట రూ. 25వేల కోట్లు బడ్జెట్లో నిధులు ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ రెండేళ్లయిన అమలు కాలేదని కాబట్టి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు కోసం మార్చి 17 ఇందిరాపార్క్ వద్ద వివిధ చేతి వృత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో జరిగే ధర్నా కు రజక వృత్తిదారులందరూ పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు.

# సంస్కార్ లో ఘనంగా ఉమెన్స్ డే

**గోల్కొండ టైమ్స్, బోడుప్పల్**

ఫిర్జాదిగుడా లోని సంస్కార్ ది లైఫ్ స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు లెక్చరర్ గా పని చేస్తున్న పద్మమ్మ , హైకోర్టు అడ్వకేట్ లక్ష్మీ శ్రీనివాస్, స్కూల్ డైరెక్టర్ ఫౌండర్ మోహన వంశీ, మధుమతి, అధ్యక్షులు అరుణాసింగ్ లను ఘనంగా సన్మానించారు. యూకేజీ, ప్రీ ప్రైమరీ ని విజయవంతంగా పూర్తి చేసి ప్రైమరీ లోకి అడుగుపెడుతున్న మొదటి మైలు రాయిని ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందించి అభినందించారు.మాథ్స్ ఒలంపియాడ్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పథకాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి.ఈ వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.



# హైదరాబాద్ లో దంపతుల హత్య

### మృతులు మహబూబాబాద్ జిల్లా వాసులు

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామ శివారు గన్యచక్ర తండాకు చెందిన భార్యాభర్తలు హైదరాబాద్లో దారుణంగా హత్యకు గురైన ఘటన కలకలం రేపుతోంది.గన్యచక్ర తండాకు చెందిన ధారావత్ సోము, అతని భార్య మంగమ్మ జీవనోపాధి కోసం హైదరాబాద్లోని పటాన్ చెరువులో పనిచేస్తూ జీవనం గడుపుతున్నారు. ఎప్పటిలాగే పనికి వెళ్లి రాత్రి సమయంలో ఇంటికి వచ్చిన తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు వారిని హత్య చేసినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పటాన్ చెరువు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది. హత్యకు గల అసలు కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.ఇదిలా ఉండగా, హత్యకు గురైన దంపతుల కుమార్తె వసంతకు ఈరోజు పదో తరగతి పరీక్ష ఉండటంతో స్థానికులు ఆమెను పరీక్ష రాయడానికి తీసుకెళ్లారు. తల్లిదండ్రుల మృతి నేపథ్యంలో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

# కార్పొరేట్‌ల కోసమే మూసీ సుందరీకరణ

**పేదలకు ఇచ్చిన హామీలు గుర్తుకు రాకపోవడం దారుణం**
**ఆరు గ్యారెంటీల అమలు ఎక్కడా?**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో :**

మూసీ సుందరీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తున్న తీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారశైలిని విమర్శిస్తూ, "మింగ మెతుకు లేదు కానీ.. మీసాలకు సంపెంగ నూనె" అన్న సామెతను ఆయన గుర్తు చేశారు. హిమాయత్ సాగర్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన 'పవర్ పాయింట్ వర్సెస్ పబ్లిక్ పాయింట్'లో పాల్గొన్న కేటీఆర్, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సామాన్యుల జీవితాలను ఎలా చిన్నాభిన్నం చేస్తున్నాయో కళ్లకు కట్టారు. ప్రజల కష్టాలను పట్టించుకోకుండా కేవలం కాంట్రాక్టులు, కమీషన్ల కోసమే ఈ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని ఆయన ఆరోపించారు. నిన్న ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన సమావేశంపై బాధితులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, కానీ అక్కడ వారి సమస్యల ప్రస్తావనే లేకపోవడం శోచనీయమని కేటీఆర్ అన్నారు. మూసీ తీరంలో ఇళ్లు కోల్పోతున్న వారికి ఉపశమనం కలిగించే ప్రకటన ఏదైనా వస్తుందని అందరూ భావించారని, కానీ సీఎం కేవలం తన పంతాన్ని నెగ్గించుకోవడానికే ప్రయత్నించారని విమర్శించారు. ఒకవైపు తన వద్ద పైసా లేదని, ఢిల్లీకి వెళ్తే చెప్పులు ఎత్తుకుపోతారేమోనని భయపడే పరిస్థితి ఉందని చెబుతూనే, మరోవైపు లక్షన్నర కోట్లతో మూసీ ప్రక్షాళన చేస్తామనడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇది ప్రజలను తప్పుదోవ పట్టించే చర్య తప్ప మరొకటి కాదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందంటూ సాకులు చెబుతున్న ప్రభుత్వం, రైతుల రైతుబంధుకు, రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్లకు నిధులు కేటాయించ లేక పోతోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీల ఊసే ఇప్పుడు వినిపించడం లేదని, వాటి గురించి అడిగితే నిధుల కొరత అంటున్నారని మండిపడ్డారు. హామీల అమలుకు చేతులు రావడం లేదు కానీ, మూసీ సుందరీకరణకు మాత్రం లక్షల కోట్లు ఎక్కడి నుంచి వస్తాయని ఆయన ప్రశ్నించారు. అందాల పోటీల కోసం రూ.200 కోట్లు ఖర్చు చేసే ప్రభుత్వానికి, పేదలకు ఇచ్చిన హామీలు గుర్తుకు రాకపోవడం దారుణమని కేటీఆర్ నిప్పులు చెరిగారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ పునర్నిర్మాణం కోసం, సాగునీటి ప్రాజెక్టుల కోసం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. అది రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే ప్రణాళిక అయితే, ఇప్పుడు రేవంత్‌రెడ్డి ఇస్తున్న పీపీటీలు కేవలం విధ్వంసాన్ని సూచిస్తున్నాయని విమర్శించారు. కేసీఆర్ ప్రాజెక్టుల ద్వారా నీరు ఇచ్చి రైతులను ఆదుకుంటే, ప్రస్తుత ప్రభుత్వం ఇళ్లు కూలగొట్టి పేదలను రోడ్డున పడేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణానికి, విధ్వంసానికి ఉన్న తేడాను ప్రజలు గమనిస్తున్నారని, ఈ రెండున్నరేళ్ల పాలనలో హైదరాబాద్‌లో ఒక్క కొత్త ఫ్లై ఓవర్ కానీ, బిల్డింగ్ కానీ నిర్మించారా అని నిలదీశారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో వేల ఇళ్లను కూల్చివేయడమే రేవంత్‌రెడ్డి సాధించిన విజయమని కేటీఆర్ ఎద్దేవా చేశారు. బాధితులు లేని చోట, కేవలం ఫైవ్ స్టార్ హోటళ్లలో సూట్లు, బూట్లు వేసుకున్న వారి మధ్య కూర్చుని లక్షల కోట్లు ఎలా ఖర్చు పెట్టాలో చర్చించడం విడ్డూరంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రికి అసలైన బాధితుల ఆవేదన వినిపించడం లేదని, కేవలం కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలే కనిపిస్తున్నాయని ఆరోపించారు. మూసీ మురికిని కడిగే పేరుతో సామాన్యుల కొంపలను కొల్లేరు చేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని కేటీఆర్ తన ప్రసంగంలో ఆవేదన వ్యక్తం చేశారు.

తమ ఆస్తులు కోల్పోతున్నామని, ఇళ్లు పోతే తాము ఎక్కడికి వెళ్లాలని ఆర్తనాదాలు చేస్తున్న ప్రజల పక్షాన నిలబడటానికే 'పవర్ పాయింట్ వర్సెస్ పబ్లిక్ పాయింట్' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వం కేవలం గణాంకాలతో మాయ చేస్తోందని, కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమని అన్నారు. అభివృద్ధి అంటే భవనాలు కూల్చడం కాదు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం అని హితవు పలికారు. రేవంత్ రెడ్డి వైఖరి చూస్తుంటే విధ్వంసమే ఆయన ధ్యేయంగా కనిపిస్తోందని, ప్రజల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర బడ్జెట్ కంటే ఎక్కువ ఖర్చుతో కూడిన మూసీ ప్రాజెక్టు వెనుక ఉన్న అసలు రహస్యాన్ని ప్రజలు తెలుసుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఒక్క రూపాయి ఆదాయం లేని పనుల కోసం ఇంత భారీ వ్యయం చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. నిధుల కొరతతో కునారిల్లుతున్న విద్యా, వైద్య రంగాలను గాలికొదిలేసి, కేవలం విలాసవంతమైన ప్రాజెక్టుల వెంట పడటం పాలకుల అనాలోచిత నిర్ణయాలకు నిదర్శనమని అన్నారు. రైతులకు రుణమాఫీ పూర్తిగా చేయలేదని, కొత్త రేషన్ కార్డుల ఊసే లేదని, ఇవన్నీ వదిలేసి మూసీ చుట్టూ తిరగడం రాజకీయ స్వలాభం కోసమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. ప్రభుత్వ విఫల విధానాల వల్ల రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కొత్తగా పెట్టుబడులు రాకపోగా, ఉన్న కంపెనీలు పక్క రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి నెలకొందని అన్నారు. ఇలాంటి సమయంలో అభివృద్ధి పనులపై దృష్టి సారించకుండా, ప్రజల మధ్య విభేదాలు సృష్టించే పనులు చేయడం సరికాదని సూచించారు. మూసీ బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని, వారి ఇళ్లను కూల్చనివ్వబోమని కేటీఆర్ స్పష్టం చేశారు. పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడిపితే తాము అడ్డుకుంటామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకుని, వాస్తవ పరిస్థితులను గ్రహించాలని కేటీఆర్ కోరారు. పబ్లిక్ పాయింట్ అంటే ఏమిటో ప్రజల వద్దకు వస్తే తెలుస్తుందని, ఎయిర్ కండిషన్ గదుల్లో కూర్చుని నిర్ణయాలు తీసుకుంటే కాదని హితవు పలికారు. ప్రజల మనోభావాలను గౌరవించని ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాగించలేదని గుర్తు చేశారు. బాధితుల పక్షాన నిలబడటమే విపక్షంగా తమ బాధ్యత అని, ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ఎండగట్టడం ఆపుతామని అనుకోవడం భ్రమ అని కేటీఆర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.






## హోటళ్లపై ఆకస్మిక దాడులు

*14 గృహ ఎల్పీజీ సిలిండర్లు స్వాధీనం*

**గోల్కొండ టైమ్స్, నారాయణపేట :**

అక్రమంగా గృహ ఎల్పీజీ సిలిండర్లను వినియోగిస్తే వాటిని సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. శనివారం నారాయణపేట పట్టణంలోని హోటళ్లపై ఎన్ఫోర్స్‌మెంట్ డీటీతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా, 14 గృహ ఎల్పీజీ సిలిండర్లు అక్రమంగా వినియోగిస్తున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న సిలిండర్లను తదుపరి ఆదేశాలు వచ్చేవరకు భద్రంగా ఉంచేందుకు గురు కృప భారత్ గ్యాస్ ఏజెన్సీకి అప్పగించినట్లు చెప్పారు. హోటళ్లు, ఇతర వ్యాపార సముదాయాల్లో గృహ వినియోగానికి కేటాయించిన సిలిండర్లను అక్రమంగా వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హెచ్చరించారు.



## పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పోలీసుల బందోబస్తు

**గోల్కొండ టైమ్స్, నారాయణపేట :**

జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో పోలీసుల ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లాలో మొత్తం 43 పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పహారా కాస్తూ భద్రతను పర్యవేక్షిస్తున్నారు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పరీక్ష కేంద్రాల పరిసరాల్లో నిఘా ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు తిరగకుండా ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపట్టారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయేందుకు పోలీసులు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.



## రామకృష్ణ పురం డివిజన్‌లో ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పర్యటన

**సమస్యలు వివరించిన రామ్ నరసింహాగౌడ్**

**గోల్కొండ టైమ్స్, ఎల్బీ నగర్ :**

శ్రీ రామకృష్ణపురం డివిజన్‌లో శనివారం వివిధ సమస్యల పరిష్కారం కొరకు పర్యటన చేస్తున్న మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలసి పలు సమస్యలను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ డాక్టర్ వీరమళ్ళ రామ్ నరసింహాగౌడ్ వివరించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని విజయపూరి కాలనీలో గత కొన్ని రోజులుగా వర్షపు నీరు, డ్రైనేజీ పొంగిపొర్లుతు దుర్భారమైన వాసనాతో కాలని ప్రజలకు ఇబ్బంది పడుతున్నరని, మిగతా కాలనిలో దోమలు, వీధి కుక్కలు, గుంతల మాయమైన రోడ్లు, డ్రైనేజీ, కాలనీలలో పార్కుల సుందరీకరణ, విధిదీపాలు, వేసవి కాలంలో మంచినీటికి ఇబ్బంది లేకుండా చూడాలని అయనకు విన్నవించారు. కార్యక్రమంలో ఎంఎంసి అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కుమారుడు, కోడలుకు ఏపీ సీఎం చంద్రబాబు ఆశీర్వాదం

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్ :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌కు విచ్చేసి, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య, కోడలు సాక్షి దంపతులను ఆశీర్వదించారు. ప్రజాభవన్‌కు చేరుకున్న చంద్రబాబుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క – నందిని దంపతులు పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, వారి భవిష్యత్తు సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందజేశారు. గత మార్చి 5వ తేదీన సూర్య విక్రమాదిత్య వివాహ వేడుక జరిగిన విషయం తెలిసిందే. ఆ సమయంలో భట్టి విక్రమార్క స్వయంగా ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి చంద్రబాబును వివాహానికి ఆహ్వానించారు. అయితే, అప్పట్లో ఉన్న అత్యవసర కార్యకలాపాలు, బిజీ షెడ్యూల్ కారణంగా చంద్రబాబు వివాహానికి హాజరు కాలేకపోయారు. ఈ క్రమంలోనే నేడు ప్రత్యేకంగా ప్రజాభవన్‌కు విచ్చేసి నూతన దంపతులకు తన అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిల్లా శ్రీధర్ బాబ, వాకిటి శ్రీహరిలు పాల్గొన్నారు.



## నారాయణపేట జిల్లాలో సిలిండర్లకు కొరత లేదు

- ఎల్పీజీ సరఫరాలో లోటు రానివ్వం
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్రారెడ్డి

**గోల్కొండ టైమ్స్, నారాయణపేట :**

నారాయణపేట జిల్లాలో గృహ అవసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పీ.జీ. సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేర సరఫరా చేసేందుకు పగడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సిలిండర్లకు కొరత లేదని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనుతో కలిసి గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్ లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎల్.పి.జి డీలర్ ల దగ్గర బుకింగ్ స్టాక్, సరఫరా పై ప్రతి రోజు రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని ఈ సందర్భంగా సమావేశంలో ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు వివరించారు. అమెరికా–ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో చమురు, ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని, జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దని అదనపు కలెక్టర్ సూచించారు. ఎల్.పి.జి గ్యాస్ కు ఎలాంటి కొరత లేదని, అదేవిధంగా ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చెందిన వసతి గృహాలు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు వంటి సంస్థలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు సరఫరా చేయాలని ఆదేశించారు.

జిల్లాలో గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ వాణిజ్య అవసరాలకు వినియోగించినా.. స్టాక్ నిల్వ చేసినా ..చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌర సరఫరాల శాఖ అధికారులు, డి.టి.లు,ఎస్. ఐ తో కూడిన 5 టీమ్ లు ఏర్పాటు చేసినట్లు , ఆ బృందం హోటళ్ళు,రెస్టారెంట్ లు తనిఖీలు చేస్తారని ఆయన తెలిపారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారని తేల్చి చెప్పారు.

పౌర సరఫరాల శాఖ ఏర్పాటు చేసిన టీమ్ లు హోటళ్ళు,రెస్టారెంట్ లు తనిఖీ చేసిన సమయంలో గృహ వసరాలకు వాడే ఎల్.పి.జి.గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వినియోగించినట్లు నిర్ధారణ అయితే వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద 31 6 ఏ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కాగా ఆన్ లైన్ లో బుక్ చేసుకున్న వినియోగదారులకు డెలివరీ జరగాలని, డెలివరీ బాయ్ లు సిలిండర్లను డైవర్ట్ చేయకుండా డీలర్ లు వారికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. గ్యాస్ సిలిండర్ నిర్దేశించిన పరిణామంలో గ్యాస్ సరఫరా చేయాలని, తూనికల కొలతల అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బాల్ రాజ్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజ ర్ సైదులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ , మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఏ. రషీద్, డీలర్లు భీమయ్యగౌడ్, శాంత్ కుమార్, అశోక్, ఉదయ్, దత్తాత్రేయ, భాస్కర్, శ్రీనివాస్, శాంతయ్య ,ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



**సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్స్ కోసం దరఖాస్తులకు ఆహ్వానం**

జిల్లాలో ఎస్సి యాక్షన్ ప్లాన్ 2025–26ను విడుదల చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి తెలిపారు. ఈ యాక్షన్ ప్లాన్ ద్వారా బ్యాంకు అనుసంధానంతో పలు ఆర్థిక సహాయ పథకాలు అమలు చేయనున్నట్లు చెప్పారు. రవాణా రంగం పథకం క్రింద ఈ–టూ వీలర్, ఈ–త్రీవీలర్ వాహనాలు అందించనున్నట్లు తెలిపారు. అలాగే వ్యవసాయ పథకాల క్రింద సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్స్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు.

జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీ పరిధిలోని షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు ఈ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వ్యవసాయేతర పథకాల కోసం అభ్యర్థుల వయస్సు 21 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండాలి. వ్యవసాయ ఆధారిత పథకాల కోసం 21 నుంచి 60 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని చెప్పారు. అభ్యర్థులు ఈ నెల 17 నుంచి 24 వరకు tsobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా లేదా ఇంటర్నెట్/మీసేవా కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభ్యర్థుల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలకు మించకూడదని, పట్టణ ప్రాంతాలైన మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్, నగర పంచాయతీల ప్రాంతాల అభ్యర్థుల ఆదాయం రూ.2 లక్షలకు మించకూడదని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు, మీసేవా ద్వారా జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ–ద్విచక్ర వాహనాల కోసం ఎస్సి వ్యవస్థాపకులు, గిగ్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. జొమాటో, స్విగ్గి, రాపిడో, ఉబేర్ వంటి సంస్థలతో పనిచేస్తున్న వారు సంబంధిత సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. సోలార్ పంప్ సెట్ కోసం కనీసం రెండు ఎకరాల భూమి కలిగిన వారు పట్టాదార్ పాస్‌బుక్ సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు కూడా సమర్పించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి వివరించారు.



## శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు మంత్రి వాకిటి శ్రీహరికి ఆహ్వానం

**ఆహ్వానపత్రికను అందజేసిన ఆలయ ఈవో**

**గోల్కొండ టైమ్స్, భద్రాచలం :**

మార్చి 27న భద్రాచలంలో నిర్వహించనున్న సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో,ఆలయ అర్చకుల బృందం ఆహ్వానించింది. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రోచ్ఛారణలతో మంత్రి వాకిటి శ్రీహరి దంపతులను ఆశీర్వదించారు. భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరిగే సీతారాముల కల్యాణ మహోత్సవం దేశవ్యాప్తంగా ఉన్న భక్తులకు అత్యంత ప్రాధాన్యత కలిగిన ఆధ్యాత్మిక వేడుక అని ఆలయ అధికారులు తెలిపారు.ఆహ్వానాన్ని స్వీకరించిన మంత్రి వాకిటి శ్రీహరి భద్రాచలం శ్రీరాముని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు.మంత్రిని ఆహ్వానించిన వారిలో భద్రాచలం ఆలయం ఈవో దామోదర్, ఆలయ ఉప ప్రధానార్చకులు శ్రీనివాస రామానుజం, రామాయణంపారాయణుడు అంతర్వేదికృష్ణమాచార్య, ఏఈఓ భవానీ రామకృష్ణలు ఉన్నారు.




## కోటకొండలో చేనేత కళాకారులకు మగ్గాలు, పరికరాల పంపిణీ

**గోల్కొండ టైమ్స్, నారాయణపేట :**

కోటకొండ చేనేత క్లస్టర్ పథకం (ఎన్‌హెచ్‌డీపీ) కింద చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో శనివారం మగ్గాలు, పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లస్టర్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు అందించగా, చేనేత కళాకారులు 10 శాతం వాటా చెల్లించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకుని తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అవసరమైన సహాయ సహకారాల కోసం తాను ఎల్లప్పుడూ చేనేత కళాకారుల వెన్నంటే ఉంటానని భరోసా ఇచ్చారు. మొదటి విడతలో మంజూరైన నిధుల కింద 72 మంది చేనేత కళాకారులకు మగ్గాలు మరియు పరికరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు డి.బాబు (మహబూబ్‌నగర్ & నారాయణపేట), కోటకొండ చేనేత సహకార సంఘం లిమిటెడ్ అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు, ప్రగతి చేనేత సహకార సంఘం అధ్యక్షులు సౌడం నర్సిములు, అభివృద్ధి అధికారి రాజేష్ బాబు, సహాయ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. చేనేత కళాకారులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

**రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను**



**గోల్కొండ టైమ్స్, నారాయణపేట :**

జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సజావుగా జరిగేలా చూడాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం పదో తరగతి పరీక్షలు ప్రారంభం కాగా జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్, బ్రిలియంట్ హైస్కూల్ లోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్ళి పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలైన తాగునీరు, ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు, తరగతి గదుల్లో వెంటిలేషన్ తదితర ఏర్పాట్లు ఉండాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు అవకాశం లేకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## కుమ్మెర పెత్తందారులను అరెస్టు చేయాలి

**ఏప్రిల్ 26, 27 రాష్ట్ర స్థాయి కుల రహిత సాంస్కృతిక ఉత్సవాలు**
**రాష్ట్ర బడ్జెట్ లో దళితులకు కేటాయింపులే కాదు ప్రతి పైసా ఖర్చు చేయాలి**
**కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిటి స్కైలాబ్ బాబు**
**కులరహిత సాంస్కృతిక ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ**

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్ :**

78 ఏళ్ల స్వాతంత్రం తరువాత కూడా ప్రజల మధ్య కులమత వైశమ్యాలు కొనసాగడం విచారకరమని సాటి మనుషులంతా నాతో సమానం అని చాటి చెప్పాలని సదుద్దేశంతో ఏప్రిల్ 26 27 తేదీలలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు తెలిపారు. శనివారం చిక్కడపల్లి కెవిపిఎస్ రాష్ట్ర కార్యాలయం వద్ద కులరహిత సాంస్కృతిక ఉత్సవాల కరపత్రాలను కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి కార్యకర్తలచే ఆవిష్కరింపజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 11 జ్యోతిబాపూలే జయంతి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా పాటించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుందన్నారు రాష్ట్రంలో కొనసాగుతున్న కుల వివక్ష అంటరానితనాన్ని రూపుమాపాలని కులరహిత సాంస్కృతిక ఉత్సవాల ద్వారా ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావాలని వారు కరపత్రాలను ఆవిష్కరించారు. రాష్ట్రంలో 200 గ్రామాలలో వీడీసీల పేరిట అట్టడుగు తరగతులపై దౌర్జన్యాల కొనసాగుతున్నాయని గత పది ఏండ్ల కాలంలో 143 కుల దురహంకార హత్యలు జరిగాయని దళితులు పేదల పైన రోజురోజుకి దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని చెప్పారు.

రాష్ట్రంలో జానపద కళాకారులు డప్పు కళాకారులు వివిధ సాంస్కృతిక రూపాలు హాజరుకావాలని కోరారు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ గణాంకాల ప్రకారమే దేశవ్యాప్తంగా నెలకు పదివేల సంఘటనల చొప్పున జరుగుతున్నాయని చెప్పారు ఈ దౌర్జన్యాలను అరికట్టడంలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు పైగా వాటిని ప్రోత్సహించే విధంగా బిజెపి విధానాలు ఉన్నాయని చెప్పారు. కేంద్ర బిజెపి సర్కార్ వైఫల్యం వల్ల సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు గ్యాస్ కొరత ఏర్పడిందని తద్వారా విద్యార్థులకు భోజనం వద్దనా ఇబ్బందిగా మారిందన్నారు ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజనం వంట కాలు కూడా మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయని చెప్పారు గ్యాస్ కొరతకు నరేంద్ర మోడీ ప్రభు త్వం అమెరికాతో అంట కాగుతున్న లొంగుబాటు వైఖరి కారణమని చెప్పారు నాగర్కర్నూల్ జిల్లా కుమ్మె ర గ్రామంలో రజక దళిత కుటుంబం పై దౌర్జన్యం చేసి రెండు నెలల పసి బిడ్డను హత్యగావించిన పెత్తందారులందర్నీ తక్షణమే అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. మార్చి 16 నుంచి జరగనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో దళితులకు జనాభా దామాషా ప్రకారం కేటాయిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వాలు వాటిని ఖర్చు చేయడంలో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. బడ్జెట్ జనాభా దామాషా ప్రకారం కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గతంలో బడ్జెట్ కేటాయింపులు జరిపి ఖర్చు చేయని ప్రతి పైసా ఈ ఆర్థిక సంవత్సరంలో ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య పాలడుగు నాగార్జున నందిపాటి మనోహర్, పల్లెర్ల లలిత ఎం ప్రకాష్ కరత్, జి రాజు పి అశోక్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తిప్పారపు సురేష్ డి రాధాకృష్ణ కోట గోపి మంద సంపత్ బొట్ల శేఖర్ దుర్గం దినకర్ ఉప్పలి మల్కయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ గంగాధర్ , అన్నం పట్ల కృష్ణ బి సుబ్బారావు ఎన్ బాలపీరు ఉసిల్ల కుమార్ రత్నం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

Publish, printed & Owned by GOLCONDA TIMES MEDIA NETWORK, Survey of INDIA, Uppal, Hyderabad -500039, Cont: +919542605665, +918977912565, mail us: golcondatimes99@gmail.com, E-mail: admin@golcondatimes.com.